## మత్స్యకార్మికుల జీవనోపాధి కోసమే

# ఉచితంగా చేప పిల్లల పంపిణీ



నిజాంసాగర్ ప్రాజెక్టులో చేప, రొయ్య పిల్లలను విడుదల చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ రాజు తదితరులు

- జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు
- నిజాంసాగర్ ప్రాజెక్టులో చేప, రొయ్య పిల్లల విడుదల

నిజాంసాగర్, అక్టోబర్ 5: మత్స్యకార్మికుల జీవనోపాధి కోసమే ప్రభుత్వం ప్రతి సంవత్సరం వంద శాతం రాయితీపై చేప, రొయ్య పిల్లలను జలాశయాల్లో విడుదల చేస్తున్నదని జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో చేప, రొయ్య పిల్లలను గురువారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్టులో 48లక్షల చేప, 48 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేశామని చెప్పారు. జిల్లాలోని 697 చెరువులు, నిజాంసాగర్, కౌలాస్‌నాలా ప్రాజెక్టుల్లో కలిపి 2.97 కోట్ల చేప పిల్లలను విడుదల చేయాలనే లక్ష్యం ఉందన్నారు. జిల్లాలో 11,200 కుటుంబాలు, 220 మత్స్యసహకార సంఘాలు ఉన్నాయని, నిజాంసాగర్ ప్రాజెక్టును నమ్ముకొని రెండు వేల మంది మత్స్యకార్మికులు జీవిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ అధికారం చేపట్టిన అనంతరం చేప, రొయ్య పిల్లలను వంద శాతం రాయితీపై అందజేయడంతో పాటు కావాల్సిన వలలు, తెప్పలు, వాహనాలను రాయితీపై సమకూరుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి వరదారెడ్డి, సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు విఠల్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సొసైటీ చైర్మన్లు నర్సింహారెడ్డి, వాజిద్‌అలీ, విఠల్‌రెడ్డి, ఆరేపల్లి సర్పంచ్ సంగవ్వ, ఎంపీటీసీ దేవదాస్, నాయకులు నారాయణ, రమేశ్, సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, మత్స్యకార్మిక సంఘం నాయకులు నామాల శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష సామగ్రి అందజేత

పిట్లం, అక్టోబర్ 5: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం 11మంది ఆరోగ్య కార్యకర్తలకు వైద్యాధికారులు శివకుమార్, రోహిత్‌కుమార్ పరీక్ష సామగ్రిని అందజేశారు. ఆరోగ్య కార్యకర్తలకు ప్రమోషన్ కోసం నిర్వహించే పరీక్ష సామగ్రిని అందజేశామని వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకట్‌రాములు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను పరిశీలించిన ఇరిగేషన్ ఎస్ఈ



గుజ్జుల్ చెరువు అలుగును పరిశీలిస్తున్న ఎస్ఈ వేదవతి

గాంధారి, అక్టోబర్ 5: మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులను నీటిపారుదల శాఖ ఎస్ఈ వేదవతి గురువారం పరిశీలించారు. మండలంలోని ముదెల్లి పెద్ద, చిన్న చెరువులు, తిమ్మాపూర్, గుజ్జుల్ చెరువుల కట్ట, తూము, అలుగులను ఆమె పరిశీలించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులకు మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎల్లారెడి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మల్లేశ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమేశ్, ఏఈ దత్తాద్రి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, శరత్ తదితరులు ఉన్నారు.

## నేడు రామారెడ్డి మండలానికి ఎమ్మెల్యే రాక

రామారెడ్డి, అక్టోబర్ 5: మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం వస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీల పంపిణీ



ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ సావిత్రి

పిట్లం, అక్టోబర్ 5: ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకునేందుకే సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని ఏఎంసీ చైర్‌పర్సన్ వాసరి సావిత్రి అన్నారు. ఆమె గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిట్లం గ్రామానికి చెందిన 87మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఎంపీపీ కవిత, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పిట్లం సర్పంచ్ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేశ్, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నర్సాగౌడ్, జగదీశ్, కరీం, ఇబ్రహీం, షఫీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు



మహేశ్‌ను సన్మానిస్తున్న ఆర్యక్షత్రియ యువజన సంఘ సభ్యులు

గాంధారి, అక్టోబర్ 5: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన సిందె మహేశ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. దీంతో మండల కేంద్రానికి చెందిన ఆర్యక్షత్రియ యువజన సంఘ సభ్యులు మహేశ్‌తోపాటు అతడి తండ్రి భోజారావుకు గురువారం శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జాదవ్ సురేశ్‌రావు, జింగురు సురేశ్, సిందె రాజారావు, నితిన్‌రావు, శివకుమార్, శ్రీకాంత్‌రావు, స్వప్నిల్ పాల్గొన్నారు.

***11 మంది ఎంపిక..***

తాడ్వాయి, అక్టోబర్ 5: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 11 మంది యువకులు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఉద్యోగ ఫలితాల్లో తాడ్వాయి నుంచి ఆరుగురు, బ్రాహ్మణపల్లి నుంచి ఇద్దరు, నందివాడ నుంచి ఒకరు, ఎర్రాపహాడ్ నుంచి ఇద్దరు కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించారు. ఎంపికైన యువకులను ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

***సదాశివనగర్ మండలం నుంచి..***

సదాశివనగర్, అక్టోబర్ 5: సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లికి చెందిన కాట్యాడి అశ్విని, అడ్లూర్ ఎల్లారెడ్డికి చెందిన మాసిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, బట్టు ఇందు, శేకెల్లి ప్రశాంత్, మోడెగామ గ్రామానికి చెందిన సోని, విష్ణువర్ధన్, ధర్మారావుపేట్‌కు చెందిన సృజన్‌రెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించారు. వారిని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



ఉపకరణాలను పంపిణీ చేస్తున్న ఎంఈవో రామస్వామి

తాడ్వాయి, అక్టోబర్ 5: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ చిన్నారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత ఉపకరణాలను విద్యార్థుల తల్లిదండ్రులకు గురువారం అందజేశారు. 27మంది విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంఈవో రామస్వామి తెలిపారు. తాడ్వాయి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కళ్యాణి, ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం ప్రతిభ, ఐఈఆర్పీలు స్వప్న, మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెండ్లికి వరం 'కల్యాణలక్ష్మి'



పిట్లంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎంపీపీ కవిత తదితరులు

పిట్లం, అక్టోబర్ 5: రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడ బిడ్డ పెండ్లికి వరమని ఎంపీపీ కవిత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని 109మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే విధంగా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ వాసరి సావిత్రి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, పిట్లం, కొడప్‌గల్ సర్పంచులు విజయలక్ష్మి, కవిత, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు విజయ్, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, నర్సాగౌడ్, జగదీశ్, నవీన్, షఫీ, కరీం, కో-ఆప్షన్ సభ్యుడు రహిమాన్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

***పెద్దకొడప్‌గల్‌లో..***

పెద్ద కొడప్‌గల్, అక్టోబర్ 5: పెద్దకొడప్‌గల్ మండలంలో 76 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని పథకాలు కేవలం మన రాష్ట్రంలోనే అమలవుతున్నాయని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి సీఎం కేసీఆర్ పెద్దన్నలా నిలుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుండేరావు, భూషప్ప, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు అల్పాహారం ప్రారంభం

పిట్లం, అక్టోబర్ 5: మండలకేంద్రంలోని బోయివాడ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అల్పాహార పథకాన్ని శుక్రవారం ప్రారంభించనున్నట్లు ఎంఈవో దేవీసింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## ఈవీఎంల వినియోగంపై ఓటర్లకు అవగాహన



అచ్చంపేటలో అవగాహన కల్పిస్తున్న గిర్దావర్ అంజయ్య

నిజాంసాగర్, అక్టోబర్ 5: ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగించుకొనే విధానంపై గిర్దావర్ అంజయ్య ఆధ్వర్యంలో మండలంలోని నిజాంసాగర్, సుల్తాన్‌నగర్, అచ్చంపేట, ఆరేపల్లి గ్రామాల్లో గురువారం ఓటర్లకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులతో కలిసి ఈవీఎం ద్వారా ఓటు ఎలా వేయాలనే విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్,ఎమ్మెల్యే షిండే ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు, విద్యార్థులు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 5: అడిగిన వెంటనే నాగిరెడ్డిపేటకు ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు మండల ప్రజలందరూ రుణపడి ఉంటారని ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జాజాల ఫ్లెక్సీకి గురువారం క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం ఇంజినీరింగ్ చేసిన ప్రతి ఒక్కరికీ ఐటీ ఉద్యోగం వస్తున్నదని, అందుకు సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ కృషియే కారణమని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, సిద్ధయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.